తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం
4 అక్టోబర్ 2025 | పేజీలు : 08





Follow :


## ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు సన్మానం

- నవరాత్రి ఉత్సవాలు విజయవంతం.. కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్

**తాండూరు అక్టోబర్ 3(జనంసాక్షి) :** పట్టణంలోనీ ఆదర్శనగర్ పాతకుంటలో కొలువైన శ్రీ మాత కట్టమైసమ్మ దేవాలయంలో గత 9 రోజులు నవరాత్రి వేడుకలు, బతుకమ్మ సంబరాలు విజయవంతం చేసినందుకు కాలనీ వాసుల అందరికీ శ్రీ మాత కట్టమైసమ్మ ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఇన్వేటర్ అందజేసిన దాతలు హనుమంత్ రెడ్డి ఉప్పు సిద్ధన్న, గౌరవ అధ్యక్షులు వర్త్య విఠల్ నాయక్ మరియు అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో సన్మానిచారు.అదే విధంగా నవరాత్రుల సమయంలో సమయం ఇచ్చి అన్నివిధాల సహకరించిన భాస్కర్ రెడ్డి, నవాజ్ రెడ్డి, మహేశ్, అజిలయ్యను ఘనంగా సన్మానిచారు.



ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీ స్సులతో కాలనీ ప్రజలు మరియు పట్టణ ప్రజలు శుభిక్షంగా ఉండాలని అమ్మవారి వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ఎస్. సుధాకర్. మెకానిక్ , నల్ల పాపయ్య, టి రాములు వెంకటయ్య శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్ రెడ్డి గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనం

**మోమిన్ పేట అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మండల పరిధిలోని బాల్ రెడ్డి గూడెం గ్రామంలో కోలాటాలు భజన కీర్తనలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు గ్రామంలోని దుర్గామాత ఉత్సాహ కమిటీ సభ్యులు గత పది రోజులుగా నిత్య అన్నదానం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి శుక్రవారం మహిళల కోలాటాలు డప్పు వాయిద్యాలు డీజే డ్యాన్సులతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమానికి జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు గ్రహీత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్ నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ చంద్రకళ గోవర్ధన్ రెడ్డి రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల నాయకులు ఉత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పండగపూట విషాదం

## ఈతకు వెళ్లిన ఇద్దరూ చిన్నారుల మృతి

- అల్లికన్పల్లిలో విషాదఛాయలు
- శోకసముద్రంలో మునిగిపోయిన తల్లిదండ్రులు



బొంరాస్ పేట,అక్టోబర్ 3( జనం సాక్షి):ఈతకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన దుద్యాల మండలం అల్లిఖాన్ పల్లి గ్రామంలో పండగపూట విషాదం నింపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గ్రామానికి చెందిన ఉదరి రాములు లక్ష్మిల కూతురు ప్రణతి(పండు)(16) 9వ తరగతి, ఈడ్గి పాండు, అరుణల కూతురు కొత్తపల్లి వృక్షిత(చిట్టి)(15) 8వ తరగతి దసరా సెలవులకు పాఠశాలలకు సెలవులు ఉండటంతో ఇంటి దగ్గరనే ఉంటూ తోటి స్నేహితులతో కలిసి శుక్రవారం గ్రామ శివారులోని చింతల్ చెరువులో సరదాగా ఈతకూడదామని వెళ్లి మృత్యువాత పడ్డారు.ఒకే రోజు ఇద్దరూ చిన్నారులు గ్రామంలో చనిపోవడంతో విషాదఛాయలు అల్లుకున్నాయి.కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.సంఘటనపై పోలీసులు







## మణికొండలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం



రాజేంద్రనగర్,అక్టోబర్1(జనం సాక్షి) శ్రీ దుర్గా శరన్నవరాత్రి సందర్భంగా మణికొండ పంచవటి కాలనీకి చెందిన కొనతం లక్ష్మణ్ గౌడ్ శ్రీ దుర్గాదేవి చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ హోమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ,నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు.

## చేవెళ్లలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

### ముగిసిన దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

చేవెళ్ల, అక్టోబరు 03 (జనంసాక్షి) దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు చేవెళ్ల డివిజన్లోని అన్నిమండలాల్లో ప్రజలు ఘనం గా నిర్వహించారు. చేవెళ్ల కేంద్రంలోని రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైభవంగా కొనసాగించారు. దుర్గమాత శోభ యాత్ర సం దర్భంగా పెద్ద ఎత్తున్న దారిపొడువునా మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. అలాగే మండల పరిధిలోని జాలగుడా, పలుగుట్ట, కమ్మెట, మల్కాపూర్, కేసారం, అల్లావాడ, పామెన, ఆలూర్. కౌకుంట్ల తదితర గ్రామాల్లోని అమ్మవార్లను కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించి క్రేన్ సహాయంతో చేవెళ్ల పట్టణ కేందంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి వారి పుష్కరిణీలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు చుట్టపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్ రెడ్డి,, గోనే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాలతికృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణా రెడ్డి, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్లు నాగమ్మ, వెంకటమ్మ, బండారి శైలజా ఆగి రెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు



సున్నపు వసంతం, రాములు, రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటేశ్, గోపాల్రెడ్డి, గుడిమాల్కపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, మండల బిజేపీ పార్టీ అధ్యక్షడు అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. చేవెళ్ల పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర, వెంకటేశ్వరస్వామి వారి తేప్పోత్సహం సందర్భంగా ఎలాంటి అవంచనియమైన సంఘటనలు చోటు చేసుకోకుండా చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్ ఆధ్వర్యంలో సీఐలు భూపాల్ శ్రీధర్, వెంకటేశం ఆద్వర్యంలో ఎస్సైలు శిరీష, సంతోష్ రెడ్డి, తేజశ్రీ, బెగరి శిరీష, పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.



## హైదర్ షాకోట్‌లో ఘనంగా దసరా సంబరాలు

**రాజేంద్రనగర్,అక్టోబర్3 (జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ హాజరై గ్రామ ప్రజలు నిర్వహించిన బతుకమ్మ వేడుకలను తిలకించారు. మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల నుంచి కళాకారుల విచిత్ర వేషధారణ నృత్యాలను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు. అనంతరం విజయవంతమైన దసరా ఉత్సవాలలో బండ్లగూడ జాగీ మున్సిపల్ కార్పొరేషన్ నూతన దసరా ఉత్సవ కమిటీ చైర్మన్ కుమార్ యాదవ్ ను ఘనంగా సన్మానించి మెమోంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు